విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

డిగ్రీ అడ్మిషన్లలో ఆన్‌లైన్ విధానం రద్దు చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : డిగ్రీఅడ్మిషన్లలో ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలని, అలాగే కృష్ణా యూనివర్సిటీలో వసతిగృహాన్ని నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి మందగల సాయికుమార్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం కామ్రేడ్ మోదుమూడి శ్రీహరిరావు భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఆఫ్‌లైన్ అడ్మిషన్ విధానంతో ప్రభుత్వ, డిగ్రీ కళాశాలల విద్యార్థులతో కిటకిటలాడేవని, గత ప్రభుత్వం ఆన్‌లైన్ విద్యావిధానం తీసుకురావడంతో ఇంటర్ పూర్తయిన విద్యార్థులు తమకిష్టమైన కళాశాలలో చేరడానికి అవకాశం లేక చదువు మాని పనులకు వెళ్తున్న పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించి ఆన్‌లైన్ విధానం రద్దు చేయాలని, అలాగే ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజులు నిర్ధారించకపోవడంతో విద్యార్థులు అయోమయంలో ఉన్నారని, వెంటనే ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజులు నిర్ధారించాలి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల వసతి గృహాల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 20 నుండి 30వ తేదీ వరకు రాష్ట్రంలోని హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకుని, ఆగస్టు 6వ తేదీన వాటి పరిష్కారం కొరకు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణా జిల్లా కన్వీనర్ సాదిక్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీగా గంగాధరరావు

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల ఎస్పీలు మారారు. పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీగా అద్నాన్ నయీమ్ అస్మి వెళుతుండగా, కృష్ణా జిల్లా ఎస్పీగా ఆర్ గంగాధర్‌రావు రానున్నట్లు తెలిసింది. ఈ మేరకు డిజిపి ఉత్తర్వులు ఇచ్చినట్టు తెలుస్తుంది. గంగాధరరావు ప్రస్తుతం సిఐడి ఎస్పీగా చేస్తున్నారు.

ఆర్ గంగాధర్‌రావు, అద్నాన్ నయీవ్‌అస్మి

ఎస్టీయూ గుడివాడ పట్టణ కార్యదర్శి షేక్ ఇబ్రహీం మృతి

విశాలాంధ్ర-గుడివాడ : బేతవోలు హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు ఎస్టీయూ గుడివాడ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి అయిన షేక్ ఇబ్రహీం (49) శనివారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందినారు. ఇబ్రహీం 2 వేల సంవత్సరంలో గుడివాడ పురపాలక సంఘంలో ఎస్టిటిగా, అనంతరం తెలుగు ఉపాధ్యాయులుగా పదోన్నతి పొందారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలో విధులు పూర్తి చేసుకుని ఇంటికి తిరిగి వచ్చే సమయంలో ప్రమాదానికి గురై చేతికి శస్త్ర చికిత్స చేయించుకొని కోలుకున్నారు. షేక్ ఇబ్రహీం భార్య జరీనాబేగం కూడా గుడివాడ పురపాలక సంఘంలో స్కూల్ అసిస్టెంట్, ఉర్దూ టీచరుగా పనిచేస్తున్నారు. వీరికి ఒక కుమారుడు. ఇబ్రహీం మృతికి ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ఇమ్మానియేల్, డి.చంద్రశేఖర్, ఎస్టీయూ జిల్లా నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

షేక్ ఇబ్రహీం (ఫైల్)

నీటమునిగిన బస్టాండ్

విశాలాంధ్ర-కూచిపూడి : సెంటీమీటరుకుపైగా వర్షం కురవడంతో బస్టాండ్ ఆవరణం నీటితో మునిగింది. దీనితో రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండటంతో గ్రామస్తుల కోరికతో గ్రామపంచాయతీ అధికారులు స్పందించి జెసిపితో డ్రైన్ మాదిరిగా రోడ్డు సైడ్ తీసి నీటిని సెంటర్లోని డ్రైనేజీలోకి పంపారు. సర్పంచ్ కొండవీటి వెంకటరమణా విజయలక్ష్మి, కార్యదర్శి ఇస్లావత్ భవాని పరోక్ష పర్యవేక్షణలో మూడో వార్డు సభ్యుడు కాకర్ల శ్రీనివాసరావు దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో బస్టాండ్ లో నీరు తాత్కాలికంగా తొలగిపోవడంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలిగాయి.

ట్రిపుల్‌ఐటీలో శ్రీవిద్యకు సీటు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- క్రమశిక్షణతో అభ్యసించే విద్య విజయాలకు తొలిమెట్టని కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అన్నారు. శనివారం ఆయన మాట్లడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఎంతటి విజయనైనా అందుకోగలమని శ్రీవిద్య నిరూపించిందని అన్నారు. పదవ తరగతి 2024 సంవత్సరంలో విద్యను అభ్యసించిన విఎల్ఎన్ శ్రీవిద్య 600 మార్కులకుగానూ 591 మార్కులు సాంధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచిందన్నారు. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీ (ఆర్‌జియూకెటి)లో త్రిబుల్ ఐటీలో సెలక్షన్ లిస్టులో సీటు సాధించిందన్నారు. ఈ సందర్భంగా శ్రీవిద్యను సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందించారు.

కుష్ఠు రహిత సమాజాన్ని నిర్మిద్దాం : సువర్చల

విశాలాంధ్ర-బంటుమిల్లి :- కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించి ప్రజారోగ్య పరిరక్షణకు కృషిచేద్దామంటూ శనివారం మండల పరిదిలోని పెదతుమ్మిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య సిబ్బందికి, ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని వైద్యాధికారి కె సువర్చల నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కె సువర్చల మాట్లాడుతూ కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే కార్యక్రమము ఈ నెల 18 వ తేదీ నుండి ఆగష్టు 12వ తేదీ వరకు లెప్రోసి కేసు డిటెక్షన్ క్యాంపెయిన్ నిర్వహిస్తారని అన్నారు. ఈ వ్యాధి మైకో బాక్టీరియా లెప్రే అనే క్రిమి వలన వస్తుంది. ఈ క్రిములు తుమ్మడం వలన, దగ్గడం వలన గాలి ద్వారా వ్యాప్తి చెందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ ఏడుకొండలరావు, పిహెచ్ఎన్ పెద్ది ఈశ్వరి, హెల్త్ సూపర్‌వైజర్ ఎం ఏసుదాసు, హెచ్‌వి కమల రత్నం, ఎంఎల్ హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్ రాజారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలి

విశాలాంధ్ర-గుడివాడ : జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను అనేక పేర్లతో విపరీతంగా చార్జీలను పెంచడం జరిగిందని, ట్రూ ఆఫ్ చార్జి, సర్దుబాటు చార్జీలు అదనంగా విద్యుత్తు వాడటానికి రకరకాల పేర్లతో విద్యుత్తు చార్జీలు పెంచడం జరిగిందని వాటిని నూతనంగా ఏర్పాడిన కూటమి ప్రభుత్వం తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు.శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆర్‌సిపి మాట్లాడుతూ నూతనంగా ఏర్పాడిన కూటమి ప్రభ్వుతం విద్యుత్ చార్జీలను నియంత్రిస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకరం విద్యుత్ చార్జీలులో ఉన్నా ట్రూ ఆఫ్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు, ఎనర్జీ చార్జీల పేర్లతో ఉన్న అదనపు చార్జీలు తగ్గించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విద్యుత్ సంస్కరణను అమలు చేస్తే రాష్ట్రాలకు అప్పులు ఇస్తానని కేంద్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది. స్మార్ట్ మీటర్లను పెట్టడం, రైతులకు ఇస్తున్న ఉచిత విద్యుత్‌ను తొలగించడానికి ఈ మీటర్లు పెడుతున్నరన్నారు. చంద్రబాబు ప్రభుత్వం మీటర్లను పెట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సమీర్ తదితరులు పాల్గొన్నారు.

2వ వార్డు ప్రధాన డ్రైయిన్ అభివృద్ధి

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశాల మేరకు గ్రామంలోని డ్రైయినేజీ పనులు అభివృద్ధి చేస్తున్నారు. ఈ అభివృద్ధి పనులలో భాగంగా శనివారం 2 వ వార్డులోని వంతెన సెంటర్ నుండి హోటల్ శ్రీనివాసరావు వెనుక గల ప్రధాన డ్రైయినేజి పనులను పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు ఆద్వర్యంలో ప్రారంభించారు. ఆ ప్రాంత ప్రజలు దగ్గర నుండి డ్రైయినేజి పనులను పరిశీలిస్తున్నారు. ఈ డ్రైయినేజి గత కొంత కాలంగా పూర్తి స్థాయిలో ప్రక్షాలన చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతన్నప్పటికి గత ప్రభుత్వంలో జరగకపోయిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నెల రోజుల వ్యవధిలోనే పనులకు శ్రీకారం చుట్టడంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీతాయలంకతో పాటు పలు ప్రాంతాల్లో డ్రైయినేజిలోని పూడికతీత పనులు చేపట్టారు.

శాకాంబరీ అలంకారంలో 'శ్రీ ఆదిలక్ష్మి కామేశ్వరి'

విశాలాంధ్ర-పమిడిముక్కల: కూడేరు గ్రామంలో కావూరి వంశస్థులు ఇలవేల్పు శ్రీ ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారు శాకాంబరీ దేవి గా అలంకరించారు. శనివారం వారాహి మాత నవరాత్రులు సందర్భముగా ఎనిమిదవ రోజున అమ్మ వారిని పలురకాల కూరగాయలు తో శాకాంబరీ దేవి గా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పాలక మండలి సభ్యులు పర్యవేక్షణలో కావూరి వంశస్థుల సహాకారంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

బందరులో ఆయిల్ రిఫైనరీ

-సాల్ట్ భూములపై చూపు

-5 వేల ఎకరాలు అవసరమౌతాయని అంచనా

-పారిశ్రామిక పార్కుగా ఎన్ఒసి : ఎంపీ బాలశౌరి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఆయిల్ రిఫైనరీ ప్రాజెక్టు మచిలీపట్నం ప్రాంతంలో ఏర్పాటౌతుంది. సాల్ట్ భూములపై చూపు రూ.60 వేల కోట్లతో ఏర్పాటయ్యే ఈ రిఫైనరీ నిర్మాణం నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎంపి బాలశౌరి చెప్పారు. దీనికి సుమారు ఐదు వేల ఎకరాల వరకు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. ఇదే ప్రతిపాదనను బిపిసిఎల్ ప్రతినిధి బృందం సీఎం వద్ద ప్రస్తావించింది. అయితే ప్రయివేటు భూములు సేకరించడం ప్రభుత్వానికి ఆర్థిక భారంగా ఉంటుంది. దీనికి తోడు 2019కి ముందు బందరు పోర్టు నిర్మాణం, పరిశ్రమల అవసరాల పేరుతో పరిసర గ్రామాల్లోని 20 వేల ఎకరాల పూలింగ్, సేకరణకు పూనుకోవడం వివాదంగా మారింది. తర్వాత ఎన్నికల్లో దీని ప్రభావం పడింది. ఈ క్రమంలోనే తాజాగా ఈ ప్రాంతంలోని సాల్ట్ భూముల లభ్యతను పరిశీలిస్తున్నారు. తీరంలోని 8,708.29 సాల్ట్ భూములు ఉన్నాయి. కృత్తివెన్ను మండలం ఇంతేరు, పాండ్రాక పరిసర ప్రాంతాల్లో వెయ్యి ఎకరాలు ఉండగా, మిగిలిన భూములన్నీ బందరు తీర ప్రాంతంలోనే ఉన్నాయి. ఏడాదిన్నర క్రితం ఈ భూముల లీజు గడువు ముగిసింది. తిరిగి లీజు పునరుద్ధరించలేదు. బందరులోని పల్లెతుమ్మలపాలెంలో 6,600 ఎకరాల్లో భారత్ సాల్ట్ పరిశ్రమ ను ఏర్పాటు చేశారు. దీని లీజు పునరుద్ధరించలేదు. భారత్ సాల్ట్ కు కేటాయించి భూములకు ఎన్ఒసి తీసుకుని పరిశ్రమకు కేటాయించేందుకు పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది.

ఈ ప్రాజెక్టు మచిలీపట్నం ప్రాంతంలోనే

విభజన హామీల్లో భాగంగా రాష్ట్రంలోని కోస్తా తీర ప్రాంతంలో ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి. దీనికి అవసరమైన వేల ఎకరాల భూములు అందుబాటులో ఉన్నాయని బందరు ఎంపి. బాలశౌరి గతంలో ప్రకటించారు. తాజాగా భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బిపిసిఎల్) అధికార బృందం ఈ రిఫైనరీ ఏర్పాటుపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో చర్చించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ప్రాజెక్టుకు భూములు ఎక్కడ కేటాయిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

నీట మునిగిన పొలాలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం బజార్ వరకుకురుస్తున్ వర్షంతో వరి పొలాలు జలమయమయ్యాయి మధ్యాహ్నం నుంచి తెరిపిచ్చినా వాతావరణం మేఘావృతంగానే ఉంది. శుక్రవారంరాత్రితెల్లవార్లు కురిసిన వర్షం సుమారు ఒక సెంటీమీటర్ గా నమోదయింది. దీనితో పల్లపు ప్రాంతాలు జలమయమవటం కొన్ని ప్రాంతాలలోపొలాలు మునిగిపోయాయి. అలాగే వరి "వెద "పద్ధతిన సాగు చేసిన అయ్యంకి, మొవ్వ, నరసం పాలెం, భట్లపెనుమర్రు, పెడసనగల్లు, కాజ, అవురుపూడి, పాలంకిపాడు తదితర ప్రాంతాల్లోని పంట పొలాలలో సైతం నీరు నిలబడింది. ఈ ఏడాది కూడా ఖరీఫ్ సీజన్లో వర్షాల మూలంగా ప్రమాదాలు ఉన్నాయని, అటు ప్రభుత్వం కానీ, ఇటు అధికారులు కానీ పొలాల ముంపు సమస్య పరిష్కారం పై యుద్ధప్రాతిపదికన దృష్టి సారించకపోతే ఈ ఏడాది కూడా గత ఏడాది చేదు అనుభవాలే సరి చూడాల్సి వస్తుందని రైతులు కళ్ళనీలపర్యంతం అవుతున్నారు.

అధ్వానంగా రహదారులు

వాహనదారులకు ఇబ్బందులు

పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని పలు గ్రామాల ప్రధాన రహదారులు అధ్వానంగా మారడంతో వర్షాలు వచ్చినప్పుడు భారీ వాహనాలు వెళ్లాలంటే ఫీట్లు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. దీనితో వర్షాలు వస్తున్నాయి అంటేనే భయపడాల్సిన పరిస్థితి దాపురించింది. కూచిపూడి కేంద్ర బిందువుగా చేసుకునే నాలుగు వైపులా రహదారుల పరిస్థితి ఇలాగే ఉంది. వర్షాల సమయంలో మీరు నిలిచిన గోతులలో నుంచి వాహనాలు నడపాలంటేప్రాణాలనుఅర చేతిలో పెట్టుకోవాల్సి వస్తుందని వాహనదారులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రాత్రి నుంచి కురిసిన వర్షంతో గోతులలో నిలబడిన నీరుతో వాహనదారులుపడరానిపాట్లు పడ్డారు. బార్లపూడి రోడ్డు నుంచి భట్లపెనుమర్రు జిల్లా పరిషత్ రోడ్డుమీదుగా పెడసనగల్లు రహదారులపై ఉన్న గోతులు, లేచిన కంకర రాళ్లు ప్రమాద భరితంగా ఉన్నాయి. ఈ రహదారులపై ఉన్న గోతుల దుస్థితిపై ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అధ్యయనం చేసి నియోజకవర్గానికి రహదారుల మరమ్మతుల కోసం కేటాయించిన నిధులనుంచి ప్రాధాన్యతా క్రమంలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధిపరిచి వర్షాకాలంలో రహదారి గోతులలో జరిగే ప్రమాదాలను అరికట్టి సాఫీగా రాకపోకలకు చేయూత నివ్వాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

పంట కాలువల్లో చెత్తను తొలగించలేదు

విశాలాంధ్ర-అవనిగడ్డ : పంట కాలువల్లో చెత్తను, వ్యర్థాలను తొలగించలేదు. దివిసీమ వాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో సుమారు 7,850 ఎకరాలు వరి సాగు జరుగుతుంది. పులిగడ్డ ఆక్విడేట్‌కు ఐదేళ్లలో ఏ విధమైన మరమతులు చేయకపోవడంతో క్షీణదశకు చేరుకుంది. గత సంవత్సరం ఆగష్టు నెల 25వ తేదిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మరమతులు నిర్వహించాలంటూ రైతు దీక్ష నిమిత్తం రైతులకు పిలుపునిచ్చారు. అయినప్పటికి అప్పటి ప్రభుత్వంలో ఏ మాత్రం మార్పు లేదు. ఈ పులిగడ్డ ఆక్విడేట్ క్రింద సుమారు 51 వేల ఎకరాలలో వరి పంట సాగు జరుగుతుంది. ప్రస్తుతం ఈ సంవత్సరం ప్రతి ఎకరానికి సాగు నీరు అందించేలా చర్యలు తీసుకుంటానని ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్ హామీ ఇవ్వడం, ఆ దిశగా మండలి అడుగులు వేయడం జరుగుతుంది. కాలువల చివరి భూముల వరకు నీరు అందుతుందో లేదో అన్న విషయంపై రైతులకు మాత్రం ఆందోళనగానే ఉంది.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు ప్రారంభించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : గత వైయస్ఆర్ ప్రభుత్వం నిలిపివేసిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను తిరిగి ప్రారంభించాలని జీవో నెం 12,14 రద్దు చేసి సంక్షేమ బోర్డును కొనసాగించాలని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్‌కు భవన నిర్మాణ కార్మికులు వినతి పత్రం అందచేశారు. మండలికి తన నివాసంలో అవనిగడ్డ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అన్నపరెడ్డి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు యాసం శ్రీనివాస్, చల్లపల్లి మండల జిల్లా కమిటీ సభ్యులు ముత్యాల రామకృష్ణ, మోపిదేవి మండల బిల్డింగ్ వర్కర్స్ కార్యదర్శి సిరివెళ్ళ రాజశేఖర్‌తో పాటు పలువురు మండలిని కలిసి తమ సమస్యలను వివరించి పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు.

అవనిగడ్డలో 57.6 మి.మీ వర్షపాతం

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డలో 57.6 మి.మీ వర్షపాతం నమోదైంది. రుతుపవనాల ప్రభావంతో శుక్రవారం అర్ధరాత్రి నుండి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభం అయ్యి 57.6 మి.మీ వర్షపాతం నమోదు అయ్యింది. ఈ వర్షంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం కాగా శనివారం యడాతెడపి లేకుండా సన్నపాటి వర్షం కురుస్తూ ఉండటం పలు పనులపై రావాల్సిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శనివారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు కావడంతో వర్షానికి తోడు ప్రభుత్వ కార్యాలయాలన్నీ మూసి ఉండటంతో వెలవెల బోయింది. వర్షపాతం మాత్రం రైతులకు ఊరటనిస్తుంది.

క్రీడాకారులకు ఉపకార వేతనం



విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: నాదెళ్ల బసవపూర్ణయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ప్రతిభలోని క్రీడాకారులందరికి శుక్రవారం ఉపకార వేతనం అందజేశారు. మేనేజింగ్ ట్రస్ట్ నాదెళ్ల బ్రహ్మాజీ రావు మాట్లాడుతూ 1993లో ట్రస్ట్ ను స్థాపించామని అప్పటినుంచి క్రీడల ఎన్నో కార్యక్రమాలు ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ట్రస్ట్ తరఫున వాలీబాల్, బాక్సింగ్, కబడ్డీ, అథ్లెటిక్స్, జూడో, త్రోబాల్ క్రీడాంశాలలో ప్రతిభగల 25 మంది క్రీడాకారులకు 1500 రూపాయల చెక్కులను అందించామన్నారు. భవిష్యత్తులో మరింత మంది క్రీడాకారులకు సాయం చేసే విధంగా ట్రస్ట్ ను ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాదెళ్ళ మౌనిక, ఎన్ రాజగోపాలరావు, మాగంటి శ్రీనివాసరావు, నాదెళ్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపులకు గురి చేయటం అన్యాయం

విశాలాంధ్ర-పెడన : అధికారులను బెదిరింపులకు గురి చేయడం ఎంత వరకు సమంజసం అని పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ విమర్శించారు. ఈ మేరకు చైర్మన్ చాంబర్లో శనివారం పాత్రికేయులు సమావేశం నిర్వహించారు ఇటీవల ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో జరిగిన మున్సిపల్ అధికారుల రివ్యూ సమావేశం లో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బొడ్డు వేణుగోపాలరావు ఎమ్మెల్యే సాక్షిగా అధికారులను బెదిరించి మీటింగ్లు వ్యవహరించారని చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ అన్నారు. పట్టణ అభివృద్ధి కోసం కౌన్సిల్ సమావేశంలో ఎజెండాలోని అంశాలను సమావేశంలో ప్రస్తావిస్తుంటే ప్రతి అభివృద్ధిపనికి ప్రతిపక్ష జనసేన కౌన్సిల్ సభ్యురాలు అడ్డుపడటం డీసెంట్ ప్రకటించటం పట్టణ అభివృద్ధికి అటుపట్టడం కాదా అని ప్రశ్నించారు .మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు వేణుగోపాలరావు తన కుటుంబాన్ని వ్యక్తిగతంగా విమర్శించడం సరికాదని అవినీతి ఎవరి హయాంలో జరిగిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఆయన ఒంటెద్దు పోకడి వల్లే గతంలో మున్సిపల్ ఎన్నికలలో కేవలం ఒక్క సీటుకు మాత్రమే పరిమితం అవడం నిజం కాదా అని ప్రశ్నించారు.అనంతరం వైస్ చైర్మన్ కాజా మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత బెదిరింపు పరిపాలన చేయవద్దని పెడన పట్టణ అభివృద్ధికి చేతనైతే సహకరించాలని కోరారు. వైసీపీ కౌన్సిల్ సభ్యుడు పిచ్చుక సతీష్ మాట్లాడదు కౌన్సిల్ పరంగా మెజారిటీ సభ్యులు ఆమోదం ఎజెండా అంశాల్లో జరుగుతుందని, లేనిపోని ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఎన్నికల వరకే పార్టీలో ఆ కోణంలో ఆలోచించలే గాని అభివృద్ధి విషయంలో అడ్డుపడటం సమంజసం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ను మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు తదితరులు ఉన్నారు.

'కామినేని'లో ప్రివిలేజ్ కార్డులు ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్: వైద్య సేవల కోసం తమ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లుకు స్పెషల్ ప్రివిలేజ్ కార్డులు అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు . విజయవాడ పోరంకిలోని కామినేని ఆసుపత్రి. ఈ కార్డు ద్వారా రోగులు తమ ఆసుపత్రి లోని వైద్య సేవల్లో పలు డిస్కౌంట్లు పొందవచ్చని వెల్లడించారు. ఈ మేరకు ప్రివిలేజ్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బోడె ప్రసాద్ ను కామినేని ఆసుపత్రి యాజమాన్యం సన్మానించారు. ఈ సందర్భంగా కామినేని హాస్పిటల్స్ క్లస్టర్ హెడ్, పీ సునీల్ కుమార్ మాట్లాడుతూ "అందరికీ మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో కామినేని ఆసుపత్రి పనిచేస్తోందన్నారు. రోగులు డిస్కౌంట్ ధరలకే వైద్య సేవలను పొందే సౌకర్యం ఈ కార్డు కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా పెనమలూరు ఎమ్మెల్యే, బోడె ప్రసాద్ మాట్లాడుతూ ఇంత గొప్ప వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లను నేను ప్రశంసిస్తున్నానన్నారు. ఈ ప్రివిలేజ్ కార్డ్ చొరవతో విజయవాడలోని ఎంతో మంది పేషెంట్లు లబ్ధి పొందుతారన్నారు. . కామినేని ఆసుపత్రి అందిస్తున్న ప్రివిలేజ్ కార్డు ద్వారా వైద్య సేవల్లో మెడిసిన్ కొనుగోలులో పలు డిస్కౌంట్లు పొందవచ్చన్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో కామినేని ఆసుపత్రి తీసుకున్న ఈ చొరవ హర్షనీయమ్మాన్నారు. ఈ కార్యక్రమంలో పీ సునీల్ కుమార్ (క్లస్టర్ హెడ్), డాక్టర్ పాపారావు (ఆర్థోపెడిక్ సర్జన్), డాక్టర్ వర్ధన్ (జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్), డాక్టర్ వినతి (పల్మనాలజిస్ట్), డాక్టర్ సుధీర్ (న్యూరాలజిస్ట్) తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | భారత ప్రభుత్వ రంగ సంస్థ

01461 - UMFB గుడివాడ బ్రాంచి
10/52-1, గౌరిశంకరపురం,
గుడివాడ - 521301

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB గుడివాడ (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) శాఖ # 10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, లాంఛనాత్మకంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తమును** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB గుడివాడ (పూర్వపు ఆంధ్రాబ్యాంక్) శాఖ # 10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 14-08-2024**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది ఈ-ఆక్షన్‌కి ముందు వరకు**

1) ఋణగ్రహీత, కో-అప్లికెంట్ మరియు హామీదారుల వివరములు : 1) శ్రీ చింతపల్లి రామ్‌ప్రసాద్, తండ్రి : సిహెచ్ వెంకట కుటుంబరావు, డి.నెం. 13-295, 13వ వార్డు, పాటిమీద, గుడివాడ, కృష్ణా జిల్లా, ఏపి - 521301. **2) శ్రీమతి చింతపల్లి పుష్పలత, భర్త** : సిహెచ్. రామ్ ప్రసాద్, డి.నెం. 13-295, 13వ వార్డు, పాటిమీద, కృష్ణా జిల్లా, ఏపి - 521301.

బకాయి మొత్తం : ది : 31-12-2023 నాటికి రూ. 1,89,19,177.82/- (అక్షరాలా ఒక కోటి ఎనభై తొమ్మిది లక్షల పంతొమ్మిది వేల నూట డెబ్బై ఏడు రూపాయల ఎనభై రెండు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్టులు & ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : శ్రీమతి చింతపల్లి పుష్పలత గారి పేరిట ఎ.పి. - 521301, కృష్ణా జిల్లా, గుడివాడ మండలం, పాటిమీద, 13వ వార్డు, ఆర్ఎస్ నెం. 94/3, అసెస్‌మెంట్ నెం. 9413, డి.నెం. 13/295 వద్ద 582.60 చ॥గ॥ల విస్తీర్ణంలోగల ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** కైకాల సామ్రాజ్యం గారి కాంపౌండ్ వాల్, **దక్షిణం :** ఈ ఆస్తికి మరియు కోన మల్లిఖార్జునరావు గారి ఆస్తికి మధ్య గల జాయింట్ కాంపౌండ్ వాల్, **పడమర :** మున్సిపల్ బజారు, **ఉత్తరం :** బొప్పన వీరభద్రరావు గారి కాంపౌండ్ వాల్.

రిజర్వు ధర : రూ. 1,70,85,000/- ధరావత్తు : రూ. 17,09,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,00,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://ebkray.in** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం బ్రాంచి హెడ్ మొబైల్ నెం. **80749 14547**, బ్రాంచి **Mail ID : ubin0801461@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టం 8(6)/రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 08-07-2024 | సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : గుడివాడ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ UMFB బ్రాంచి

ప్రజలకు భరోసా కల్పిస్తాం

వినూత్న రీతిలో పోలీసింగ్ నిర్వహిస్తాం

బాధ్యతలు స్వీకరించిన ఎన్టీఆర్ జిల్లా సీపీ రాజశేఖరబాబు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ప్రజలకు భరోసా కల్పిస్తామని, వినూత్న రీతిలో పోలీసింగ్ నిర్వహిస్తామని కొత్తగా వచ్చిన ఎన్టీఆర్ పోలీస్ కమిషనర్ ఎస్వీ. రాజశేఖరబాబు అన్నారు. బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోలీస్ కమిషరేట్‌లో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో నమ్మకాన్ని, భరోసా కల్పించాల్సిన బాధ్యత తన ఉందన్నారు. వినూత్న రీతిలో పోలీసింగ్, నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఫిర్యాదు దారుల్లో నమ్మకం కలిగేలా చర్యలు చేపడతామన్నారు. సీటిజన్ పోర్టల్ ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులు తెలియచేవచ్చని, గ్రీవెన్స్ సెల్‌ను మరింత పటిష్టం చేస్తామన్నారు. మహిళల భద్రత విషయంలో ప్రత్యేక దృష్టి ఉంటుందన్నారు. అలాగే టెక్నాలజీని కూడా పూర్తిగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని చెప్పారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, సీసీ కెమెరాలు పని తీరును మెరుగు పరుస్తామని అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టేందుకు అందరూ సహకరించాలని చెప్పారు. ఉమెన్ మిస్సింగ్ కేసుల్లో సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాల నివారణ పై చర్యలు తీసుకుంటామని అన్నారు. రాత్రి, బవళ్లు పోలీస్ బీట్స్ మరింతగా పెంచడం జరుగుతోందన్నారు. సైబర్, క్రైమ్ నేరాల పై అడ్డుకట్టవేసేందుకు వినూత్న రీతిలో కార్యక్రమాలు చేపడతామన్నారు. సైబర్ నేరాలకు గురైయితే వెంటనే 1930 కాల్ చేయాలని, సాంకేతిక పరిజ్ఞానంతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు అధిరాజ్ సింగ్ రాణా, కే.శ్రీనివాసరావు, ఏటీటీఎస్ ఉదయ రాణి, కే.చక్రవర్తి, ఏడీసీపీలు టీ.కనకరాజు, ఎం.కృష్ణమూర్తి నాయుడు, డి.ప్రసాద్, ఏసీపీలు, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబును కలిసిన సీపీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): సీఎం కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడును ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ. రాజశేఖర బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

వీఆర్వో ప్రభాకరరావుకు ఎమ్మెల్యే నివాళులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : శనగపాడుకి చెందిన కీసర ప్రభాకర రావు. నందిగామ పట్టణం లో 7వ సచివాలయంలో వీఆర్వోగా పని చేస్తున్నారు. శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శనివారం ఆమన మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

నిరుద్యోగులను మోసం చేసిన బ్రైట్ కెరియర్ గ్రూపుపై

కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ: ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేసిన బ్రైట్ కెరియర్ గ్రూపుపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక హనుమాన్ పేటలోని దాసరి భవన్ నందు బ్రైట్ కెరియర్ గ్రూపు సంస్థ బాధితులతో కలిసి శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రబాబు మాట్లాడుతూ విజయవాడ గాంధీనగర్‌లో ఉన్న బ్రైట్ కెరియర్ గ్రూపు సీఈఓ విష్ణు చౌదరి, మేనేజర్లు విజయేంద్ర సింగ్, ఆకాష్ సింగ్‌లు నెదర్లాండ్‌లోని ఆర్మో ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నెలకు 3000 యూరోస్, (ఇండియా కరెన్సీలో రూ.2,89,000) ఇప్పిస్తామని సుమారుగా ఏపీ నుంచి120 మందిని, దేశవ్యాప్తంగా 500 మంది నిరుద్యోగుల నుండి ఒక్కొక్కరికి 75 వేల రూపాయల చొప్పున ఫీజులు వసూలు చేశారని తెలిపారు. హెల్త్ చెకప్‌లు ఫిజికల్ టెస్టులు అన్ని పూర్తి చేసుకొని కాల్ లెటర్ కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి, కార్యాలయం మూసి వేసి , నిరుద్యోగులను నట్టేట ముంచారని చెప్పారు. బ్రైట్ కెరియర్ గ్రూప్ ద్వారా నష్టపోయిన బాధితులు పక్షాన ఏఐవైఎఫ్ ఉండి పోరాడుతుందని, వారికి న్యాయం చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలో చేపడతామని తెలిపారు. బ్రైట్ కెరియర్ గ్రూపు సీఈఓ విష్ణు చౌదరిని అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ కేంద్రంలో అనేక సంస్థలు ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్నా జిల్లా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. నిరంతర పర్యవేక్షణ, సరైన విధానం లేకపోవడమే ఇటువంటి ఘటనలకు కారణం అన్నారు. బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, రాష్ట్ర హెూం మంత్రి, డీజీపీలను కలిసి వినతిపత్రాల అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు, బ్రైట్ కెరియర్ గ్రూప్ సంస్థ బాధితులు ఎస్ ఆదిత్య, ఎస్ జై రామ్, ఏఐవైఎఫ్ నాయకులు సింగంశెట్టి మోహన్ ప్రసాద్, గాడి అజయ్, హరీష్‌లు పాల్గొన్నారు.

వర్షాలపై అప్రమత్తం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో కురుస్తున్న వర్షాలకు వర్షం నీరు రోడ్లపై నిలువ ఉండకుండా చర్యలు తీసుకునేందుకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ.మహేష్ ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ శనివారం నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం వల్ల రోడ్లపై నిల్వ ఉన్న నీళ్లను అప్రమత్తంగా ఉండి ఎయిర్ టెక్ మిషన్స్ సహాయంతో నిరంతరం శుభ్రపరుస్తుండాలని అధికారులను ఆదేశించారు. తొలత బెంజ్ సర్కిల్ జంక్షన్ గురునాన కాలనీ జంక్షన్ రహదారులపై ఉన్న వర్షపునీటి నిల్వలను వెంటనే తీసివేయాలని వర్షపునీరు రోడ్ల పైన నిల్వ ఉండకుండా ఉండేందుకు సైడ్ డ్రెయిన్లు కూడా ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తూ వర్షపు నీరు వాటిలో ప్రవహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జోనల్ కమిషనర్లు వారి వారి పరిధిలో ఫీల్డ్‌లో ఉంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ శుభ్రపరచాలని ఆదేశించారు. ప్రజలకు, ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలగకుండా నగరంలో ప్రతి సర్కిల్లో వర్షపు నీటిని పరిశుభ్రపర్చటంతో పాటు పొంగుతున్న మురుగును, అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్ నిల్వలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. ఎన్టీఆర్‌సర్కిల్ వద గల బందరు కాలువ మేజర్ ఔట్ ఫాల్ డ్రెయిన్, మహానాడు రోడ్డు మేజర్ ఔట్ ఫాల్ డ్రెయిన్, మహానాడు రోడ్ ఎన్ఏసీ ఫంక్షన్ హాల్ వద్ద ఉన్న రైవస్ కాలువ మేజర్ ఔట్ ఫాల్ డ్రెయిన్ చివర కలిసే పరిశీలించిన ఆయన నీటి ప్రవాహానికి ఎలాంటి అవరోదం లేకుండా వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. మూడు సర్కిల్లో జోనల్ కమిషనర్లకు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకుంటూ తమ తమ పరిధిలోని ఔట్ ఫాల్ డ్రెయిన్‌లను, ఆ డ్రెయిన్‌లు ప్రవహించే చిట్టచివరి ప్రాంతం వరకు సాయంత్రం కల్లా పూడికలన్నీ తీసివేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు, సర్కిల్-3 అసిస్టెంట్ హెల్త్ ఆఫీసర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ కంటివైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అంధత్వ నివారణ, పర్యావరణం, ఉచిత ఆరోగ్య శిబిరాలు, తదితర సేవల్లో ప్రపంచ వ్యాప్తంగా లయన్స్ క్లబ్ సేవలు అమోఘమని లయన్స్ సీనియర్ లీడర్, క్లబ్ ఆఫీసర్స్ అడ్వైజర్ లయన్ కొల్లూరి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మెగా సిటీ సభ్యుడు లయన్స్ జిల్లా రీజియన్ ఛైర్‌పర్సన్ సుధీర్ పాల్ రెడ్డి అందించిన సేవలకు కొల్లూరి అభినందన పూర్వక సత్కారం అందజేశారు. ఈ కార్యక్రమం విజయవాడ సీతారామపురంలోని రూపా డెకార్స్‌లో జరిగింది. ఈ సందర్భంగా కొల్లూరి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు భవిష్యత్ మరింత సేవలు విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సీనియర్ నాయకులు గుండపు చంద్రశేఖర్, అంజలి, క్లబ్ కార్యదర్శి డాక్టర్ బ్రహ్మదేశం వసంతకుమార్, బచ్చు సూర్య ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

'దిల్ సే కరో బాత్, భగవాన్ కే సాథ్' కాంపైన్‌ను ప్రారంభించిన ఐటీసీ మంగల్ దీప్

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశపు ప్రీమియర్ అగర్ బత్తి బ్రాండ్ ఐటీసీ మంగల్దీప్ తమ కొత్త, 'దిల్ సే కరో బాత్, భగవాన్ కే సాథ్' అనగా 'భగవంతుడ్ని మీకు సన్నిహితమైన వ్యక్తిగా చేయండి' అని అర్థం ఇచ్చే తమ కాంపైన్‌ను ప్రకటించింది. ఈ విలక్షణమైన కాంపైన్ భగవంతునితో తమకు గల దైవిక సంబంధాన్ని సంబరం చేస్తుందని కాంపైన్ విడుదల గురించి ఐటీసీ మ్యాచెస్ అండ్ అగరబత్తి బిజినెస్ (ఎంఏబీ) ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తయాల్ అన్నారు. ఇది మనస్ఫూర్తిగా సంభాషణలు చేసే ఇద్దరు సన్నిహిత వ్యక్తుల మధ్య ఉన్న సంబంధంలాగా మనుష్యులు భగవంతునికి మధ్య సంబంధాన్ని ఉదాహరిస్తుందన్నారు.

ఈ కాంపైన్‌తో, బ్రాండ్ కొత్త స్థానం అనుసరిస్తుందనీ, దీనిలో విభిన్నమైన జీవితాలు, సంస్కారాలు, నమ్మకాలు, ఆధ్యాత్మికత, భక్తిని వ్యక్తీకరించే మార్గాలు ఉంటాయన్నారు. ఈ కాంపైన్ ను లక్ష్యభరితమైన ప్రేక్షకుల వద్దకు తీసుకువెళ్లడానికి, ఓగిల్వి ఇండియా ద్వారా చిత్రీకరించబడిన కొత్త యాడ్‌ను ఐటీసీ మంగల్దీప్ విడుదల చేసిందన్నారు. ఈ కాంపైన్ గురించి ఓగిల్వి ఇండియాలో గ్రూప్ క్రియేటివ్ డైరెక్టర్ రాజేష్ మణి మాట్లాడుతూ తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, అరుణాచల్ ప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో 10 జులైన నుండి ప్రసారమయ్యే ఫ్లాగ్ షిప్ టీవీసీ (యాడ్) విడుదల చేసిందన్నారు. ఈ కొత్త స్థానం గురించి ప్రచారం చేయడానికి సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ కార్యకలాపాలను ఏర్పాటు చేశామని చెప్పారు.

శ్రీ చైతన్య అధినేత బి.ఎస్.రావుకు నివాళులు

విశాలాంధ్ర-నందిగామ : శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డా. బి.ఎస్.రావు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని నందిగామ శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నివాళులర్పించారు. శ్రీ చైతన్య ఈ టెక్నో పాఠశాలలో ప్రిన్సిపల్ రమేష్ పవారి, ఏజీఎం మురళీకృష్ణ, ఉపాధ్యాయులతో కలసి బి.ఎస్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశ విద్యారంగం చరిత్రలోనే కనీవినీ ఎరుగని రికార్డ్ ఫలితాలు సృష్టించి తెలుగు ప్రజల కీర్తిని జాతీయ స్థాయిలో రెపరెపలాడించిన మహోన్నత వ్యక్తి బి.ఎస్.రావుని ప్రశంసించారు. తొలి నుంచే శిక్షణలో విప్లవాత్మకమైన మార్పులు చేపట్టి, సంచలనాత్మకమైన ప్రోగ్రామ్‌లు సృష్టించి అద్భుత ఫలితాలలో శ్రీచైతన్య అగ్రస్థానంలో నిలిపిన విద్యా ప్రధాతని పేర్కొన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అటు బోర్డు పరీక్షలతో పాటు ఇటు ఒలింపి యాడ్‌లోనూ మరెవ్వరికీ సాధ్యంకాని ఫలితాలతో చరిత్ర సృష్టించారు. శ్రీచైతన్య స్కూల్స్, కాలేజీలను 21 రాష్ట్రాలలో విస్తరించి 900 పైగా బ్రాంచీల తో, 9 లక్షలకుపైగా విద్యార్థుల తో, 50వేలకు పైగా అ ధ్యాపక, అధ్యా పకేతర సిబ్బందితో ఆసియా ఖండం లోనే అతిపెద్ద విద్యాసంస్థగా నిలిపా రన్నారు.అనంతరం గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

మాదిగల అభివృద్ధి కృషి చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మాదిగల సమగ్రాభివృద్ధి చెందాలి అంటే వర్గీకరణతో పాటు రాజకీయ ప్రాధాన్యత ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కావాలని ఏపి ఏమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు,మాదిగ సంఘాల జేఏసి ఛైర్మన్ పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ అన్నారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీలను ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరించాలని, మాదిగ మాదిగ ఉప కులాలు కలిసి 30 సంవత్సరాల పాటు సుదీర్ఘ ఉద్యమం చేసిన ఘన చరిత్ర కలిగిన ఎమ్మార్పీఎస్‌కు ఉందన్నారు.ఉద్యమం ద్వారా మాదిగ హక్కులు సాధించుకోవాలనే లక్ష్యంలో అనేక పోరాటాలు చేసి, అనేక రాజకీయ పార్టీలకు మద్దతు ఇచ్చి, మాదిగల సమగ్ర అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేస్తూ వచ్చాం అన్నారు. దానిలో భాగంగానే అనాటి చంద్రబాబు ప్రభుత్వ హయాంలోని 2000లో రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీలను ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరిస్తూ ఒక జీ.ఓ ను తీసుకురావటంతో తమ పిల్లలకు దాదాపు 25 వేల ఉద్యోగాలు వచ్చాయి.అంతే కాకుండా సంక్షేమ రంగాల్లో 25 జీ.ఓ ను తీసుకొచ్చి మాల, మాదికలకు మధ్య ఎలాంటి భేదాలకు కలగకుండా ఎవరి వాటావారికి అందించన ఘనచరిత్ర అన్నారు. అయితే మాల సోదరులు సుప్రీంకోర్టుకెళ్లి అడ్డుకున్న తర్వాత మళ్లీ సమస్యను మొదటకి తీసుకువచ్చారన్నారు. అధికారంలోకి రాగానే మాదిగ, మాల, రెల్లి కార్పొరేషన్‌లు అయితే ఏర్పాటు చేశారు కాని నిధులు విడుదల చేయకుండా మోసం చేశారు.అంతే కాకుండా ఎంతో కాలంగా అమలు చేస్తున్న 27 ఎస్సీ పథకాలను రద్దు చేశారు. దళితుల మీద దాడులు జరిగిన పట్టించుకోలేదు. మాదిగలకు ఎలాంటి రాజకీయ ప్రతినిధ్యం కల్పించలేదన్నారు.మాదిగలకు భవిష్యత్తు లేదని గ్రహించిన తాము మరలా చంద్రబాబు వెంటే ఉంటామని తెలియజేయటంతో ఆయన కూడా తమ కోరికలు అయిన ఎస్సీ వర్గీకరణ చేయటం,సామాజిక న్యాయం,రాజకీయ ప్రాతినిధ్యం ఇస్తామి హామీ ఇవ్వటంతో రాష్ట్రంలోని 35 మాదిగ సంఘాలు ఐక్యంగా మద్దతు ఇవ్వటం జరిగిందన్నారు. అలాగే మాదిగలకు ఎన్నడూ లేనివిధంగా 14 అసెంబ్లీ సీట్లు, ఒక ఎంపీ సీటు ఇచ్చారన్నారు. ప్రధాని మోడీని ఒప్పించి వర్గీకరణ చేసే బాధ్యత తీసుకున్నారన్నారు.పోలవరం ప్రాజెక్టు, ప్రత్యేక హెూదా, విభజన హామీలు,అమరావతి రైతుల సమస్యలు, రాష్ట్రం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు.మాదిగలకు అండగా నిలబడిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆగష్టు 16 నుండి హిందూపురం నుండి ఇచ్ఛాపురం వరకు మాదిగల ప్రచార యాత్ర చేపడుతున్నామన్నారు. తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.అనంతరం సభలో పేరుపోగు వెంకటేశ్వరరావుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని సభ తీర్మాణం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలోకుంటిమద్ది ఓబులేసు,దాదిపోటు నవీన్,తప్పట హరిబాబు,బొబ్బిలి వెంకటరాజు, గొడుగునూరి మునయ్య,ఆసాది గంగిశెట్టి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

గ్యాంబ్లింగ్‌కు వ్యతిరేకంగా భద్రతపై 'శస్త్ర' నివేదిక

విశాలాంధ్ర-విజయవాడ: ప్రముఖ టెక్-పాలసీ థింక్ ట్యాంక్ అయిన ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్‌తో పాటు రాష్ట్రీయ రక్షా విశ్వవిద్యాలయం కింద పనిచేస్తున్న సెక్యూరిటీ అండ్ సైంటిఫిక్ టెక్నికల్ రీసెర్చ్ అసోసియేషన్ (శస్త్ర) "భారత్‌లో బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌ను అరికట్టడం,' జాతీయ భద్రత ఆవశ్యకత" అనే పేరుతో ఒక సమగ్ర నివేదికను విడుదల చేసింది. ప్రభుత్వం ,ప్రభుత్వ రంగానికి చెందిన ప్రముఖులు, ఐక్యరాజ్యసమితి, పరిశోధనా సంస్థలు, సలహా బృందాలు పాల్గొన్న ఇటీవల జరిగిన రౌండ్‌టేబుల్ చర్చలో ఈ నివేదిక సమర్పించబడింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్, ఇంజనీరింగ్, అండ్ టెక్నాలజీ డైరెక్టర్ శస్త్ర మేనేజింగ్ డైరెక్టర్ కల్నల్ నిధీష్ భట్నాగర్ మాట్లాడుతూ, అక్రమ బెట్టింగ్, జూదం క్లిష్టమైన స్వభావాన్ని నొక్కి చెప్పారు. "ఈ కార్యకలాపాలు కేవలం వినోదం మాత్రమే కాదు, మనీలాండరింగ్, టెర్రర్ ఫైనాన్సింగ్, వ్యవస్థీకృత నేరాలతో సహా అనేక అక్రమ కార్యకలాపాలకు ఇవి వాహకాలని తెలిపారు. ప్రస్తుత న్యాయ వ్యవస్థలోని లొసుగులను ఉపయోగించుకోవడం ద్వారా ఇటువంటి సంస్థలు జాతీయ భద్రతకు పెద్ద ముప్పును కలిగిస్తాయన్నారు. అటువంటి కార్యకలాపాలను అరికట్టడానికి, తగిన చట్టాలతో సహా కేంద్రీకృత ప్రతిస్పందన, అమలు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి మన న్యాయ వ్యవస్థను సవరించడం మన వ్యవస్థలను కాపాడుకోవడంలో కీలకం." అని ఆయన వివరించారు. చారిత్రక నేపథ్యం, ప్రస్తుత చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్, ప్రభుత్వ చర్యలు, వాటి ప్రభావం, కేస్ స్టడీస్ ద్వారా మద్దతిచ్చే చట్టవిరుద్ధమైన బెట్టింగ్, జూదం కార్యకలాపాలలో పోకడలు, జాతీయ భద్రతాపరమైన సమస్యలు, పటిష్టమైన నియంత్రణ పాలన, అంతర్జాతీయ సహకారం కోసం వివరణాత్మక సిఫార్సులతో సహా అనేక క్లిష్టమైన అంశాలను ఈ నివేదిక ప్రస్తావిస్తుందని చెప్పారు.

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక

అధ్యక్ష, కార్యదర్శులుగా గాజుల శ్రీనివాసరావు, అందే మురళీమోహన్

విశాలాంధ్ర-మంగళగిరి : రోటరీ క్లబ్ ఆఫ్ మంగళ గిరి(2024-2025) నూతన అధ్యక్షుడిగా గాజుల శ్రీనివాసరావు, కార్యదర్శిగా అందె మురళీమోహన్, కోశాధి కారిగా వడ్లమూడి శ్రీనివాసరావు నియమితులైనట్లు క్లబ్ పూర్వ ప్రెసిడెంట్ అందె రేవంత్ తెలిపారు. ఈ మేరకు స్థానిక రోటరీ క్లబ్ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో రేవంత్ వివరాలు వెల్లడించారు. తన పదవీ కాలంలో మంచి సేవా కార్యక్రమాలను నిర్వహించే అవకాశం లభించినట్లు చెప్పారు. ప్రధానంగా దివ్యాంగు లకు మంగళకరము 1, 2 పేరిట రెండు విడతలుగా కృత్రిమ చేతుల పంపిణీ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. అలాగే పలు సంతృప్తి కరమైన సర్వీసు ప్రాజెక్టులను టీం సభ్యుల సహకారంతో విజయ వంతంగా నిర్వహించినట్లు తెలిపారు. రోటరీ క్లబ్ ట్రైనర్ అనిల్ చక్రవర్తి ఇసునూరు మాట్లాడుతూ రొటేరియన్లు తమ తమ వృత్తి వ్యాపారాలలో బిజీగా ఉన్నప్పటికీ సమాజ హితం కోసం పాటుపడాలనే లక్ష్యంతో సేవ ప్రాజెక్టులు చేపడుతున్నామని తెలిపారు. 2024-2025 నూతన రోటరీ క్లబ్ కార్యవర్గం ఆదివారం సాయంత్రం లిటిల్ విలేజ్ ఫంక్షన్ హాలులో ప్రమాణస్వీకారం చేయనున్నట్లు చెప్పారు. రోటరీ ఇంటర్నేషనల్ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చంద్రచౌదరి డ్రీమ్ ప్రాజెక్టు అయిన సర్వైకల్ క్యాన్సర్ వాక్సినేషన్ సేవా కార్యక్రమాన్ని రోటరీ క్లబ్, రోటరీ కరవాలంబనం ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో తొలిసారిగా 'ప్రాజెక్టు శక్తి' పేరిట మంగళగిరిలో చేపడుతుండడం తమకెంతో సంతో షంగా ఉందని అన్నారు. సమావేశంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి కార్యదర్శి అందె మురళీమోహన్, కోశాధికారి వడ్లమూడి శ్రీనివాస రావు, సర్వీసు ప్రాజెక్టు డైరెక్టర్ కాపరౌతు సుందరయ్య పాల్గొన్నారు.

బుర్రిపాలెం రోడ్డులో కారు ప్రమాదం

విశాలాంధ్ర- తెనాలి : తెనాలి నుండి బుర్రిపాలెం వైపు వెడుతున్న కారు అదుపుతప్పి కాల్వలోకి దూసుకు పోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. శనివారం మధ్యాహ్నం బుర్రిపాలెం రోడ్డులో బిసి కాలని దాటిన తర్వాత పెమ్మసాని పెట్రోల్ బంక్ వద్ద తెనాలి వైపు నుండి బుర్రిపాలెం వైపు నకు వెడుతున్న కారు ఓవర్ స్పీడ్‌తో వెడుతున్న ఈ కారు రోడ్డు ప్రక్కన వున్న కటింగ్ షాప్‌ను ఢీకొని కారు బోల్తా కొట్టి పక్కన వున్న సైడ్ కాల్వలో పడిపోయింది. ఇది గమనించిన సమీపంలో వున్న వారు పరు గున వచ్చి కారులో వున్న నలుగురిని బయటకు తీసారు. కారులో వున్న వారికి ఎటువంటి గాయాలు కాలేదు. పెద్ద ప్రమాదం తప్పిపోయిందని ఊపిరి పీల్చుకున్నారు. కారు లోపల డాక్టర్‌కి సంబంధించిన శతస్కోప్ మరియు కారు పైన ఆన్‌డ్యూటీ డాక్టర్ అని వ్రాసివున్నది.

37.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

విశాలాంధ్ర-తాడికొండ : మండలంలో శనివారం వేకువజాము నుంచి ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. ఏకధాటిగా 24 గంటలు వర్షం పడింది. పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షం దాటికి మురుగునీరు రోడ్లపైకి వచ్చింది. పల్లపు భూములలో వర్షం నీరు చేరింది. పత్తి, పెసర, మినుము, జొన్న, వరి పంటలకు ఈ వర్షం ఎంతో మేలు చేసింది. వర్షం రాకతో పంట పొలాల్లో ఎరువు కట్లను చిమ్మేందుకు రైతులు సిద్ధమయ్యారు. 37.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

క్రీడా భారతి నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

- చైర్మన్‌గా గోపాలకృష్ణ, జనరల్ సెక్రటరీగా వేణుగోపాలరావు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక స్నాప్ ఫిట్‌నెస్ సెంటర్ నందు గుంటూరు జిల్లా క్రీడా భారతి నూతన కార్యవర్గ సమా వేశం శనివారం జరిగింది. గుంటూరు జిల్లా క్రీడా భారతి ఛైర్మన్ గా గోల్డ్‌జిమ్ అధిపతి ఎం.గోపాల కృష్ణ, ప్రెసిడెంట్‌గా చల్లా వెంకటేశ్వరరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ సంబూరు సుబ్బారావు, జనరల్ సెక్రటరీగా కొసనా వేణుగోపాలరావు, ట్రెజరర్‌గా ఎం.రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీలుగా టీసీ మెంబర్‌ను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నిక కాబడిన వారు ఆదివారం విజయవాడలో జరుగు ఆల్ ఇండియా క్రీడా భారతి సమావేశంలో పాల్గొంటారని గుంటూరు జిల్లా క్రీడా భారతి సెక్రటరీ కొసనా వేణుగోపాలరావు వెల్లడించారు.

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT ANS SESSIONS JUDGE, KRISHNA AT VIJAYAWADA

In respect of Notice in I.A. No. 1663/2022 in O.S.No : 354/2017 to the Respondents

Between:
Kaki Siva Sankara Prasad (Died) and 4 Others ... Petitioners/ Plaintiffs
And
1. M/s J.S.Constructions and 3 Others .... Respondents/ Defendants

To
R-1. M/s J.S.Constructions, Rep. By its partner **Banavath Raja Sekhar, S/o Nageswara Naik,** Hindu. D.No. 10-94, Reddigari Building, Malaria Centre.
R-2. Banavath Raja Sekhar, S/o Nageswara Naik, Hindu, D.No. 10-94, Reddigari Building, Malaria Centre.
R-4. Aari Srinu, S/o Bikshalu, aged about 46 Years, F.No.4, D.No. 10-84, Lambadipet, Gollapudi, Vijayawada.

పై నెంబరు దావాలో I.A.No : 1663/2022 పిటిషను నోటీసులు మీకు కోర్టువారు పంపగా తీసుకొని యుండలేదు. అందువలన ఆ పిటిషను నోటీసు వాయిదా తెలుపుతూ విశాలాంధ్ర పేపరులో పబ్లికేషను వేయవలసినదిగా VIIIవ అదనపు జిల్లా కోర్టు, విజయవాడ వారు ది. 27-06-2024న ఉత్తర్వులు జారీచేసి వాయిదా ది. 30-07-2024కు వేసినారు. కావున ది.30-07-2024న మీరు ఉదయం గం॥ 10.30 గం॥లకు విజయవాడలోని VIIIవ అదనపు జిల్లా కోర్టులో హాజరై మీ వాదనలు తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షంలో కోర్టువారు తీర్మానించెదరు.
వాయిదా తేది : 30-07-2024

Y.V.Hanumantha Rao
ADVOCATE, for Petitioner/ Plaintiffs
33-25-17, Kasturibaipet, Vijayawada-10
Cell : 9866226486
Vijayawada : Dt : 13-07-2024